కథలు

# పరాయోళ్ళు

జి. ఉమామహేశ్వర్

# పరాయోళ్ళు

జి. ఉమామహేశ్వర్

పాలపిట్ట-బుక్స్
హైదరాబాద్

# PARAAYOLLU

by **G. UmaMaheswar**
L-102, Quality Gardenia
Chappal Bazar, Kachiguda
Hyderabad-500 027
Cell: 98498 02521
email: maheshgu@yahoo.com

© : Author

First Edition : October 2011

For Copies : Palapitta Books
# 16-11-20/6/1/1
# 403, Vijayasai Residency
Saleem Nagar, Malakpet
Hyderabad - 500 036
PH: 040-2767 8430
palapittabooks@gmail.com

Printed at : Vipla Computer Services
*(Designers & Multicolour Offset Printers)*
Nallakunta, Hyderabad - 500 044
Ph : 040-27677078, 27676910
viplavision@gmail.com

Price : ₹ **70**

# రచన ఓ క్రియాశీలత

ఆధునిక జీవితం అనేకానేక సమస్యల మిళితమైంది. సంక్లిష్టతలతో కూడినది. ఏదీ పారదర్శకంగా ఉండదు. వైరుధ్యాల చిక్కుముడులు అంత సులువుగా బోధపడవు. వర్తమాన సామాజిక సందర్భాలు భిన్నపార్శ్వాలతో బహుముఖంగా దర్శనమిస్తాయి. మనుషులు ఒక తీవ్రతలోంచి మరో తీవ్రతలోకి ప్రయాణిస్తుంటారు. వీటిని ఆకళింపు చేసుకోడం, కథారూపం ఇవ్వడంలో రచయిత ఔట్‌సైడర్‌గా కాకుండా ఇన్‌సైడర్ పాత్రని నిర్వహించాలి. ఈ పాత్రను పోషిస్తున్న రచయిత జి. ఉమామహేశ్వర్. కథాసాహిత్య పాఠకులకు పరిచితమైన పేరు ఉమామహేశ్వర్. దాదాపు పుష్కరకాలంగా అతని కథల్ని కొందరు సాహిత్య పాఠకులు సీరియస్‌గా చదువుతున్నారు. అయితే ఆ కథల్ని ఒకచోట కలిపి చదివినప్పుడే ఈ రచయిత సునిశిత దృష్టి, గాఢత, సంలీనత, అవగాహన విస్తృతి బోధపడతాయి.

ఈ కథల్ని చదవడమంటే వర్తమాన సామాజిక చరిత్రలోకి ప్రయాణించడమే. గత ఇరవై ఏళ్ళ రాజకీయ, ఆర్థిక పరిణామాల ప్రభావం ప్రజల జీవితం మీద ఎలా ఉన్నదో ఈ కథలు చెబుతాయి. అయినప్పటికీ ఒక రాజకీయ వ్యాఖ్యానం చేయడం కోసమే కథలు రాశారన్న నిర్ధారణకు రాకూడదు. ఆయా అంశాల పట్ల రచయిత కనబరచిన ఆసక్తి, సంవేదనలే కథా రచనకు ప్రేరణగా నిలిచాయి. ఈ క్రమంలో కర్నూలు జిల్లాకు సంబంధించిన జీవిత వాస్తవికతలు, సాంస్కృతికపరమైన, భాషాపరమైన విలక్షణతలు ఈ కథల్లో ఆవిష్కృతమయ్యాయి. గ్లోబలైజేషన్ పరిణామాలు ఎలాంటి జీవన విధ్వంసానికి దారితీస్తాయో ముందుగానే ఊహించడం రచయిత దార్శనికతని తెలియజేస్తాయి.

మామూలు సందర్భాల్ని ఎత్తుగడగా స్వీకరించి కథల్లోకి పాఠకుల్ని తీసుకెళ్ళగలిగే నేర్పు కథనంలోని సుగుణం. ఈ కారణంగా కథల్లో ఎలాంటి ప్రబోధాలు ఉండవు. చదివే క్రమాన పాఠకులు కథలో భాగస్వాములవుతారు. వారిలో ఓ అసంకల్పిత క్రియాశీలతకు దోహదం చేస్తాయి. కనుకనే ఉమామహేశ్వర్ కథల్ని పుస్తకంగా అందిస్తున్నాం. మా ఇతర ప్రచురణల మాదిరిగా దీనిని పాఠకులు ఆదరిస్తారన్నది మా విశ్వాసం.

– పాలపిట్ట బుక్స్

# బృందగానపు స్వరం

కర్నూలు కథా సమయం ఒక కథకుల బృందంగా గత 17 ఏండ్లుగా అస్తిత్వంలో వుంది. రాప్తాడు గోపాలకృష్ణ, టి.శ్రీనివాసమూర్తి, ఎం.హరికిషన్, జి.వెంకటకృష్ణ, తుమ్మల రామకృష్ణ, ఇనాయతుల్లా, జి.ఉమామహేశ్వర్, కె.సుభాషిణి, నాగమ్మపూలే, వీళ్ళంతా కథాసమయాన్ని సుసంపన్నం చేసిన కథకులు. ఇప్పటికే రాప్తాడు గోపాలకృష్ణ (అతడు బయలుదేరాడు) కథలూ, ఎం.హరికిషన్ (మాయమ్మ రాక్షసి, నయాఫత్వా), కథలూ, జి.వెంకటకృష్ణ (గరుడ స్తంభం, చిలుకలు వాలిన చెట్టు) కథలూ, తుమ్మల రామకృష్ణ (మట్టిపొయ్యి) కథలూ, కె.సుభాషిణి (మర్మమెల్లా గ్రహించితి తల్లి) కథలూ సంపుటులుగా వెలువడినాయి. తెలుగు కథా సాహిత్యంలో తగిన గుర్తింపునూ పొందాయి. కథాసమయం బృందంలో మంచి సంఖ్యలో కథలు రాసి కూడా సంపుటులు వెలువరించని వాళ్ళు జి.ఉమామహేశ్వర్, నాగమ్మపూలే, ఇనాయతుల్లా. అయితే ఆ కొరతను యిప్పుడు జి.ఉమామహేశ్వర్ తన కథల సంపుటి తీసుకురావడం ద్వారా తీరుస్తున్నాడు.

కథాసమయం, ఔత్సాహిక కథకులు తాము రాసిన కథలు చదివి విన్పించి, దాని మీద అభిప్రాయాలు వినడానికి వుపయోగపడిన వేదిక. అట్లాంటి వేదిక సమావేశాలను ఆయా కథకులే యేర్పాటు చేసుకొని నిర్వహించుకొనేవాళ్ళు. కథాసమయం విరివిగా కలుసుకునే కాలంలో ఉమామహేశ్వర్ ప్రతి సమావేశంలోనూ తన కొత్త కథతో ప్రత్యక్షమయ్యేవాడు. ఈ సంపుటిలోని కథలన్నీ కథాసమయం సభ్యులు వినీ మాట్లాడినవే. చర్చించినవే. కథలన్నీ ఆయా పత్రికల్లో అచ్చువకముందే మా మనసుల్లో విలక్షణ కథలుగా ముద్రింపబడినవే. ఈ కథల గుణదోషాలూ, నిర్మాణ ఎత్తుగడలూ అన్నీ బృందంగా తరచి చూసిన తర్వాత ప్రతి సభ్యుని అభిప్రాయమూ యిక్కడ ప్రస్తుతించలేం గానీ, తల్లి తన బిడ్డల్ని ఎంత మురిపెంగా చూసుకుంటుందో అట్లా యీ కథలన్నీ మా చేత పలవరించ బడినవే. ఈ కథలన్నీ వొక్కసారి చదివితే, యివి వస్తురీత్యా నిర్మాణరీత్యా కల్లోల సమాజ జీవితాలను చిత్రించిన కథలుగా పాఠకులకు స్ఫురించి, యీ 15 ఏండ్ల తెలుగు సమాజంలో సంభవించిన అనేక పరిణామాల సాక్షిగా యీ సంపుటి వాళ్ళ కళ్ళ ముందు నిలబడుతుంది.

ఉన్నత విద్యాభ్యాసం చేసిన పౌరుడిగా, ఉన్నత పదవినిచ్చే ప్రభుత్వోద్యోగాన్ని వదలి ఐటి రంగంలో వుద్యోగిగా, తన నిజ జీవితంలో బాధ్యత తెలిసిన వ్యక్తిగా ఉమామహేశ్వర్ నిరంతరం సాహిత్యోపజీవి. అతన్ని నడిపించే చోదకశక్తి సాహిత్యమే.

ఈ సున్నిత మనస్కుడైన భావుకుడు తన ప్రాంత జీవితం పట్లా తన చుట్టూ వున్న లక్షలాది సామాన్యుల పట్లా ఆర్తితో ఆలోచిస్తాడు. దాన్నంతా తనకు చేతనైన విద్య, కథా రూపంలో మిగతా లోకంతో పంచుకుంటాడు. ఆ పంచుకోవడంలోని నిజాయితీ యీ సంపుటిలోని ప్రతి కథలోనూ కన్పిస్తుంది.

మరీ ముఖ్యంగా యీ కథలన్నీ కర్నూలు కథలు, ఒక్క "ధూల్‌పేట ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్", కథ తప్ప. మొదట రాసిన 'చెంచుమిట్ట' నుండి యిటీవల కర్నూలు వరదల్లో మునిగినప్పుడు రాసిన 'మన అవసరం' దాకా, ఉమామహేశ్వర్ కథల నేపథ్యం రాయలసీమ, మరీ ముఖ్యంగా కర్నూలు జిల్లా జీవితమే. రాయలసీమ వెనకబాటుతనం –వలసలూ, కాలువల వెంబడి కోస్తా వలసా– ఆధిపత్యమూ, ఐటీరంగంలో అభివృద్ధీ– విధ్వంసమూ, మధ్యతరగతి మనిషి అమాయకత్వమూ– పతన విలువలూ, యివన్నీ ఉమామహేశ్వర్ కథా వస్తువులు.

వర్తమాన కాల చిత్రాలను ప్రతిభావంతంగా చిత్రించడమొక్కటే కాకుండా ఉమా మహేశ్వర్ కథల్లో భవిష్యదర్శనం కూడా కన్పిస్తుంది. ఈరోజు తెలంగాణా వుద్యమం వువ్వెత్తున్న ఎగిసి పడుతున్న నేపథ్యంలో యీ సంపుటిలోని 'పరాయోళ్ళు' కథ చదవండి, పది–పన్నెండేళ్ళ కిందనే కర్నూలు నుంచీ ఒక కథకుడు కోస్తా వలసాధిపత్యం ఎదుర్కొనే క్లిష్టపరిస్థితిని, తన ప్రాంత అనుభవాల నుంచీ చెప్పినతీరు ఆశ్చర్యపరుస్తుంది. తాగునీళ్ళు సహజవనరు కాస్తా వ్యాపార వనరుగా మారడాన్ని, నీళ్ళ బాటిళ్ళు రాని కాలంలోనే 'వాటర్' పేరుతో కథ రాసిన ఉమామహేశ్వర్ భవిష్యదర్శనం అర్థమవుతుంది. వర్తమాన స్థితిగతుల పట్ల ఎరుకా, భవిష్యదర్శనం రెండూ ఉమామహేశ్వర్‌ను ఉత్తమ కథకుడిగా నిలబెడతాయి.

ఒక బృందగానంలో భాగంగా తన స్వరాన్ని విప్పడం నేర్చుకున్న కథకుడు ఆ బృందగానపు ప్రధాన స్వరంగా పరిణామం చెందాడని చెప్పడానికి యీ కథా సంపుటి మంచి వుదాహరణ. కథాప్రక్రియలో పాఠకుడూ– రచయితా అభిన్నాంశాలని నమ్మిన కథాసమయం కర్నూలు బృందానికి యీ సంపుటి గురించి నాలుగు మాటలు రాయడం, తన గురించి తను రాసుకోవడమే!

మాలో ఒక్కడై ఎదిగిన యీ కథకుడిని తెలుగు సాహిత్యలోకం ఆదరిస్తుందని, మరిన్ని కథా సంపుటులు వెలువరించాలని కాంక్షిస్తూ అతనికి అభినందనలు తెలియజేస్తున్నాం.

– కథాసమయం మిత్రులు, కర్నూలు

# కథానుక్రమం


1. పరాయోళ్ళు ........................................................ 11
2. మనిషి గెలిచాడు ........................................................ 20
3. గొర్రె చచ్చింది ........................................................ 32
4. ది ధూల్‌పేట ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్ ............................ 40
5. బిడియమేలా ఓ చెలీ... ........................................................ 53
6. నిశ్శబ్ద విప్లవం ........................................................ 65
7. ఆనంద కుటీరం ........................................................ 76
8. మాయరోగం ........................................................ 84
9. బ్లాక్ హోల్ ........................................................ 98
10. చెంచుమిట్ట ........................................................ 113
11. మన అవసరం ........................................................ 119
12. రూపాంతరం ........................................................ 128
13. ఎర్రపాలు ........................................................ 137
14. వాటర్ ........................................................ 148

# పరాయోళ్ళు

ఆకాశం బాగా ముసురు పట్టి ఉంది. ఉండుండి చల్లని గాలి రివ్వుమని వీస్తోంది. అలా వీచినప్పుడల్లా మేఘాలు తేలిపోతూ అలల్లా కదుల్తున్నాయి.

దాదాపు రెండురోజులయింది. సన్నటిజల్లు ఎడతెరపి లేకుండా కురుస్తూనే ఉంది. బంగాళాఖాతంలో వాయుగుండమని చెప్పారు.

మరి వానో తుఫానో తెలియదు – ఊరిబయట, ఆయిల్ మిల్లులో ఒంటరిగా కూర్చున్న సాంబశివరావు బుర్ర అంత చలిలోనూ దట్టించిన పొట్టుపొయ్యిలా సెగలు కక్కుతోంది. బల్ల సొరుగులోంచి చుట్ట తీసి వెలిగించాడు. సరిగ్గా – ఇలాంటి వాతావరణంలోనే – పన్నెండేళ్ళక్రితం–

తుఫాన్‌కి గోదావరి శివమెత్తి ఇంటిని, ఊరిని కబళిస్తే ఊరొదిలి ఊరిమీద పడ్డాడు. తనేనా? తనలాంటివాళ్ళెందరో! సింధనూరు, గంగావతి, రాయచూరు ఎన్ని ఊళ్ళో! కట్టుబట్టల్తో ఈ ఊరికి వచ్చాడు. నాలుగైదు రెడ్ల కుటుంబాలు, కరణం ఇల్లు తప్పనిచ్చి అన్నీ గుడిసెలే. ఊరికి కరెంటున్నా వీధిలో వెలుతురు లేదు – అన్నీ బుడ్డి దీపాలే.

మొదటి సంవత్సరం పొలంలోకి కూలీగా పోయినప్పుడు గమనించాడు. రెండించీల నీళ్ళు మోటారునుంచి వృధాగా పోతున్నాయి. అంతా కలిపి ఐదెకరాల పొలం. భార్యతో చెప్పాడు–

"ఈ నీటి వసతికి మన తట్టు ఇరవై ఎకరాలు రెండుకాపులు పండిస్తారు."

ఇక్కడ ఒకే పంట. పంట కాలం అయిపోగానే కూలీ పని లేదు. భార్య హోటల్ పెడదామంది. కొత్త కొత్త టిఫిన్లు, బాగానే జరిగింది వ్యాపారం. అయితే అప్పులు వసూలు చేయడం గగనమైంది. కుట్టు మిషన్ పెట్టింది. జాకెట్లు, లంగాలు కుట్టడం – నేర్పించడం

చేసింది. అయితే సంక్రాంతికి, మాల పున్నమికి తప్ప గుడ్డలే రావు. మిగతా రోజుల్లో చినిగిపోయిన గుడ్డల రిపేర్లు ఊరికే చేసివ్వాల్సి వచ్చేది. తనకివేవీ తృప్తినివ్వలేదు.

రెండో ఏడూ కూలీగా చేశాడు. ఏం లాభం – ఎదుగూ బొదుగూ లేదు. మూడో ఏడు సోమిరెడ్డిని కలిశాడు. కౌలుకు చేస్తానన్నాడు. ఆదోనిలో వ్యాపారం కూడా వున్న సోమిరెడ్డి వ్యవసాయాన్ని పెద్దగా పట్టించుకోవడంలేదు. అందుకే రెండేళ్ళ నుండీ ఇరవై ఎకరాలు బీడు పడింది. సరేనన్నాడు సోమిరెడ్డి.

పగలు, రేయీ తేడా లేకుండా కష్టపడ్డాడు. భార్యాభర్తలిద్దరూ రెక్కలు ముక్కలు చేసుకుంటే డబ్బయితే మిగల్లేదుగాని నిలదొక్కుకోగలమనే ధైర్యం మిగిలింది. మరుసటేడు నర్సాపురం నుండి ట్రాక్టర్ తెప్పించాడు. చుట్టుపక్కలంతా బాడుగకు తిప్పి దాని ఖర్చు వెళ్లగొట్టాడు. మొత్తం యాభై ఎకరాలు సాగులో కొచ్చింది. ఆ ఏడు పంటేపంట.

అది చూసి మరేగౌడ పిలిపించాడు.

'తనకున్న అరవై ఎకరాలు వాడికో ఐదు, వీడికో పది యిస్తే, ఆ నా కొడుకులు ఎడ్లతో ఎంత కష్టపడితే తనకి లాభం యిస్తారు? కనుక మొత్తం అరవై ఎకరాలు ముందస్తు గుత్తకు తీసుకొమ్మని' చెప్పాడు. పని ఎక్కువైందని బావమరిదిని రమ్మన్నాడు. సొసైటీలో లోను తీసుకొని ట్రాక్టర్ కొన్నాడు.

సీజన్‌లో ట్రాక్టర్ ఆగిందేలేదు. ఎవరో ఒకటి రెండు ఎకరాల రైతులు తప్పితే అంతా ట్రాక్టర్‌కి అలవాటుపడ్డారు. అలా అలా అడుగులు ముందుకేస్తూ నాలుగు రాళ్ళు వెనకేశాడు.

పిల్లలు ఎదిగారు. పిల్లలతోపాటు వ్యవసాయమూ పెరిగింది, ఆదాయమూ పెరిగింది. ఊర్లోకి టీవీలు వచ్చాయి. బస్సు వచ్చింది. జనాలకి టౌన్తో అవసరాలు ఎక్కువయ్యాయి. వ్యవసాయం మానేసి వ్యాపారాలకు మళ్ళే పరిస్థితులలో భూములు కుదవబెట్టారు. ఫలితంగా పదేళ్ళలో వందెకరాల భూమి సంపాదించగలిగాడు.

ఎంత కష్టపడ్డా యింతకన్నా సంపాదించలేము అని అనుకున్నప్పుడు సంపాదనకు వేరే మార్గాలు తోచాయి.

వెయ్యెకరాల్లో పండే శనక్కాయకు దగ్గర్లో ఆయిల్ మిల్లంటే అటు ఆదోనో, యిటు పత్తికొండో పోవాలి.

లోను తీసుకున్నాడు. డికార్డిగేటరు, పక్కనే ఆయిల్‌మిల్లు – జోరుగా వ్యాపారం – ఇంకా ఏదో వెలితి – ఆలోచించాడు.

సీజన్లో ఇబ్బడిముబ్బడిగా పండే పంట టమోట. మద్రాసు నుంచి బెంగుళూరు నుంచి లారీల్లారీలు వస్తుంటాయి. గమనించాడు. పండు పాడై పోతుందేమోనని రైతులు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=679**

*** * ***